పర్యాటక ప్రగతిలో మనమెక్కడ?



2

TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

గురువారం జూలై 11,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.


ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం జూలై 11,2024పేజీలు :8 వెల :రూ 6/-

# తెలంగాణలో పసుపుజెండా!

పెట్టిన చంద్రబాబు



తెలంగాణపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇంతవరకు ఊహాగానాలు వచ్చినా బాబు నోట ఈ విషయం బయటపడలేదు. విభజన చట్టంపై ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ సందర్భంగా హైదరాబాద్ వచ్చిన ఆయన తన వైఖరి స్పష్టంచేశారు. కార్యకర్తల వినతులకు స్పందించి, తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తానని ప్రకటించారు. తమకు ఇక్కడ తెలంగాణలో పార్టీ కార్యకలాపాలు చేపట్టాలని చంద్రబాబును కార్యకర్తలు కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం తీసుకు వస్తానని, అలాగే పార్టీ పునర్నిర్మాణం చేస్తానని ప్రకటించారు. పరిస్థితుల్లో ఏపీపై చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేశ్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు.

**ఇదే అదును అంటున్న పార్టీ శ్రేణులు**
**ఆరేళ్లుగా పట్టించుకోని టీడీపీ అధినేత**
**కార్యకర్తల వినతులకు స్పందన**
**పునర్నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ**
**పూర్వవైభవం తెస్తాన్నంటున్న బాబు**
**ఆ దిశగా అడుగులు**
**నాయకుల చేరికలకు కసరత్తు**

**అక్షరవిజేత తెలంగాణ**

తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని టీడీపీ పోటీ చేసింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ శాసనసభలో 14 స్థానాలను టీడీపీ గెలుచుకుంది. ఏకకాలంలో జరిగిన 2014 లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుండి టీడీపీ లోక్‌సభ స్థానాన్ని కూడా గెలుచుకుంది. 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రెండు స్థానాలకు

### వేర్వేరు పార్టీల్లోకి వెళ్లిన టీడీపీ ఎమ్మెల్యేలు

తెలంగాణ తొలి శాసనసభ (2014)లో అడుగుపెట్టిన టీడీపీ ఎమ్మెల్యేలుగా.. మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), మాగంటి గోపీనాథ్ ( జూబ్లీహిల్స్), ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్, ప్రస్తుత తెలంగాణ సీఎం), మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి) ర్యాగ కృష్ణయ్య (లాల్ బహదూర్ నగర్) తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం) ,ఎస్ రాజేందర్ రెడ్డి (నారాయణపేట), ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), చల్లా ధర్మారెడ్డి (పరకాల), కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్ ) టి. ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్ ) తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్ నగర్ ), జి సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), ఆరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి ) ఉన్నారు.. అయితే.. ఆ తర్వాత రాజకీయ పరిణామాలతో టీడీపీ డీలా పడింది. దీంతో వీరంతా వేర్వేరు పార్టీల్లోకి వెళ్లిపోయారు. ఇందులో రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నుంచి సండ్ర వెంకట వివరాలు 2 పేజీలో

# మానవతతో భూ పరిహారం

**రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి**
**ఆర్ఆర్ఆర్ త్రైపాక్షిక ఒప్పందం త్వరితగతిన చేసుకోవాలి**
**జాతీయ రహదారుల నిర్మాణంపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**అక్షరవిజేత తెలంగాణ**

తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలి. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోవాలి. నష్టపరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి. రైతులతో కలెక్టర్లు స్వయంగా మాట్లాడి ఒప్పించాలి. నిబంధనల ప్రకారం రైతులకు ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత దక్కేలా చూడాలి.విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) పరిధిలో రోడ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై సచివాలయంలో సీఎం బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించగా.. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండటం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండటంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని జిల్లా కలెక్టర్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని అందుకు అనుగుణంగా పరిహారం

రాష్ట్రంలో జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) పరిధిలో రోడ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై సచివాలయంలో సీఎం బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించగా.. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండటం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండటంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని జిల్లా కలెక్టర్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని అందుకు అనుగుణంగా పరిహారం ఇస్తామనే భరోసాను రైతులకు ఇచ్చి భూసేకరణకు ఒప్పించాలని సూచించారు.

వివరాలు 2 పేజీలో

# మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**అక్షరవిజేత తెలంగాణ**



ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ – ఐఐటీ హైదరాబాద్ సహకారంతో మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బుధవారం సచివాలయంలో ఆయనతో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మూర్తి, మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎలిశెట్టి మోహన్ సమావేశమై చర్చించారు. బ్యాటరీలలో వినియోగించే లిథియం వంటి కీలక ఖనిజాల ఉత్పాదన భారత్‌లో ఆశించిన మేర జరగడం లేదని వారు చెప్పారు. వాటి ఉత్పత్తికి ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తే.. దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కీలక ఖనిజాల అంశంపై ఐఐటీ హైదరాబాద్, మోనాష్ యూనివర్సిటీ భాగస్వాములుగా పరిశోధనలు చేస్తున్నాయని వివరించారు. సింగరేణి గనుల వద్ద విద్యుత్ నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ – ఐఐటీ హైదరాబాద్ సహకారంతో మైనింగ్ వివరాలు 2 పేజీలో

ెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం

# అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు

**అక్షరవిజేత తెలంగాణ**

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు బోధించనున్నట్లు మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు 'అమ్మ మాట– అంగన్‌వాడీ బాట' పేరుతో జులై 15 నుంచి వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బుధవారమిక్కడ అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భద్రత, దత్తత, చైల్డ్‌కేర్ అంశాలపై శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతివెస్లీతో కలిసి జిల్లా సంక్షేమాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కో సహకారంతో రూపొందించిన న్యూట్రిషియన్



ఛాంపియన్ పుస్తకం, న్యూట్రిషియన్ కిట్లను ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాసిరకం సరకుల కట్టడికి క్షేత్రస్థాయి అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆమె ఆదేశం వివరాలు 2 పేజీలో

# డ్రగ్స్ నియంత్రణకు ప్రాధాన్యం

**అక్షరవిజేత తెలంగాణ**

శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించడంతోపాటు ప్రభుత్వ ప్రాథమ్యాలకు అనుగుణంగా పనిచేస్తానని, సంచలన కేసులను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతన డీజీపీ జితేందర్ తెలిపారు. డీజీపీగా జితేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే ఆయన కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనకు అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ బ్యాటన్ అందించి సాదరంగా స్వాగతం పలికారు. డీజీపీ కార్యాలయంలోని ఉన్నతాధికారులంతా ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. 'మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. టీజీన్యాబ్ ఏర్పాటు చేసి డైరెక్టర్‌ను నియమించింది. ఇటీవలే వాహనాలను సమకూర్చింది. ఆ విభాగం కేసులపై



ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. సైబర్‌నేరాల నియంత్రణ మరో అంశం. చాలా మంది సీనియర్ అధికారులు ఇప్పటికే దానిపై దృష్టి సారించారు. సైబర్‌నేరాలను నియంత్రించేందుకు చొరవ తీసుకుంటాం. డీజీపీగా బాధ్యతలు స్వీకరించే ముందు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన డా.జితేందర్ తెలంగాణ ఎప్పటికీ శాంతియుతమైన వివరాలు 2 పేజీలో

# తెలంగాణలో పసుపుజెండా! ఫోకస్ పెట్టిన చంద్రబాబు

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇంతవరకు ఊహాగానాలు వచ్చినా బాబు నోట ఈ విషయం బయటపడలేదు. విభజన చట్టంపై ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ సందర్భంగా హైదరాబాద్ వచ్చిన ఆయన తన వైఖరి స్పష్టంచేశారు. కార్యకర్తల వినతులకు స్పందించి, తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తానని ప్రకటించారు. తమకు ఇక్కడ తెలంగాణలో పార్టీ కార్యకలాపాలు చేపట్టాలని చంద్రబాబును కార్యకర్తలు కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం తీసుకు వస్తానని, అలాగే పార్టీ పునర్నిర్మాణం చేస్తానని ప్రకటించారు. ఇక.. ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సహం పెరిగింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఏపీపై చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేశ్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ తరుణంలో తెలంగాణపై ఫోకస్ పెట్టడానికి సమయం చాలకపోవచ్చు. కానీ, ఇక్కడ ఫోకస్ పెట్టకపోతే తెలంగాణ మళ్లీ చేజారే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**తెలంగాణలో డీలా పడింది ఇలా..**

తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని టీడీపీ పోటీ చేసింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ శాసనసభలో 14 స్థానాలను టీడీపీ గెలుచుకుంది. ఏకకాలంలో జరిగిన 2014 లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుండి టీడీపీ లోక్‌సభ స్థానాన్ని కూడా గెలుచుకుంది. 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రెండు స్థానాలకు టీడీపీ పడిపోయింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో యూపీఏతో పొత్తు పెట్టుకుని పోటీ చేసింది. ఖమ్మం జిల్లాలోని రెండు స్థానాలను టీడీపీ గెలుచుకుంది. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2015నుంచి 2022 వరకు తెలంగాణ టీడీపీకి ఎల్.రమణ, నరసింహులు, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షులుగా ఉన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పార్టీ పోటీ చేయదని చంద్రబాబు ప్రకటించడంతో కాసాని తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి నాయకుడు లేని పార్టీగా టీడీపీ మారిపోయింది.

**వేర్వేరు పార్టీల్లోకి వెళ్లిన టీడీపీ ఎమ్మెల్యేలు**

తెలంగాణ తొలి శాసనసభ (2014)లో అడుగుపెట్టిన టీడీపీ ఎమ్మెల్యేలుగా.. మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), మాగంటి గోపీనాథ్ ( జూబ్లీహిల్స్), ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్, ప్రస్తుత తెలంగాణ సీఎం), మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి) ర్యాగ కృష్ణయ్య (లాల్ బహదూర్ నగర్) తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం) ,ఎస్ రాజేందర్ రెడ్డి (నారాయణపేట), ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), చల్లా ధర్మారెడ్డి (పరకాల), కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్ ) టి. ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్ ) తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్ నగర్ ), జి సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), ఆరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి ) ఉన్నారు.. అయితే.. ఆ తర్వాత రాజకీయ పరిణామాలతో టీడీపీ డీలా పడింది. దీంతో వీరంతా వేర్వేరు పార్టీల్లోకి వెళ్లిపోయారు. ఇందులో రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నుంచి సండ్ర వెంకట వీరయ్య, అశ్వారావుపేట నుంచి ఎం. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. వీరాంతా ప్రస్తుతానికి తెలుగుదేశం పార్టీలో లేరు. ఇతర పార్టీల్లో సెటిల్ అయ్యారు.

**నాయకుల రిక్రూట్‌మెంట్**

తెలంగాణలో టీడీపీ పునర్నిర్మించాలంటే పటిష్టవంతమైన నాయకత్వమే కీలకమని అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియనది కాదు. ఇక్కడ ఓటమి చవి చూసిన బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ వైపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వలస కడుతున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుంచి వలసలు వచ్చే అవకాశాలు లేవు. అందుకే చంద్రబాబు మాట్లాడుతూ పార్టీకి నాయకత్వంలోపం ఉందని, యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. అంటే.. టీడీపీలో ఉన్న వారికి నాయకత్వం బాధ్యత అప్పగించేలా చర్యలు తీసుకుంటారని పలువురు కార్యకర్తలు ఆశిస్తున్నారు. ఒకవేళ కొన్ని ప్రాంతాల్లో సమర్ధ నాయకులు లేకపోతే ఇతర పార్టీల్లో పదవులు ఆశించి భంగపడే నేతలను పార్టీలోకి తీసుకునే అవకాశం ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# పర్యాటక ప్రగతిలో మనమెక్కడ?

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**


పర్యాటకంగా రాష్ట్రంలో అనేక ఆకర్షణలు ఉన్నా... ఆ రంగంలో పురోగమనం మాత్రం లేదు. 2022లో దేశీయ పర్యాటకుల్లో రాష్ట్ర వాటా 2022లో 3.51 శాతం...విదేశీ పర్యాటకుల్లో 0.80 శాతమే ఉంది. పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు మన కంటే ముందంజలో ఉన్నాయి. తెలంగాణతో పోలిస్తే మధ్యప్రదేశ్‌ను దాదాపు మూడు రెట్ల మంది విదేశీయులు సందర్శించారు. ప్రకృతి పర్యాటకం అభివృద్ధిపై అటవీశాఖ ఇటీవల నిర్వహించిన సమావేశంలో గడిచిన కొన్నేళ్లలో తెలంగాణలో పర్యటించిన దేశీయ, విదేశీ పర్యాటకుల వివరాలను పర్యాటకశాఖ పేర్కొంది.

**ఎందుకీ పరిస్థితి?**

కేంద్ర పర్యాటకశాఖ తమ వెబ్‌సైట్‌లో 2020-22 వరకు రాష్ట్రాలవారీ గణాంకాలను పొందుపరిచింది. దీనిప్రకారం పర్యాటక రంగంలో 2022లో తెలంగాణ దేశంలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. తమిళనాడు, యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాలు పర్యాటక పాలసీని రూపొందించి అమలు చేస్తున్నాయి. ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. తెలంగాణలో పర్యాటక పాలసీ ఖరారు కాకపోవడంతో ఆశించినంత ప్రైవేటు పెట్టుబడులు రావడం లేదు.

**హైదరాబాద్‌కే పరిమితం**

రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్, శివారు ప్రాంతాలకే పరిమితమవుతున్నారు. జిల్లాల్లో పర్యాటక ప్రదేశాలకు వెళ్లేవారి



సంఖ్య చాలా తక్కువ. ప్రైవేటు పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు రాష్ట్రానికి ఓ విధానం లేదు. బడ్జెట్ కేటాయింపులూ అతిస్వల్పం. ఇక్కడి పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయడంలో పర్యాటకశాఖ, టూరిజం కార్పొరేషన్ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. హైదరాబాద్‌లోని మెట్రో రైళ్లలో ఇతర రాష్ట్రాల పర్యాటక శాఖలు ప్రకటనలు ఇస్తుంటే... రాష్ట్రం ప్రచార ఊసే కనిపించట్లేదు. రెండేళ్లక్రితం హైటెక్స్‌లో జాతీయస్థాయి పర్యాటక సదస్సు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ నిర్వహించింది. అందులో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాల గురించి స్టాళ్లతో ప్రచారం చేసుకోగా, తెలంగాణ స్టాల్‌ని ఏర్పాటు చేయలేదు.

# డ్రగ్స్ నియంత్రణకు ప్రాధాన్యం

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ ఎప్పటికీ శాంతియుతమైన రాష్ట్రం. ఇకపై కూడా అంతే శాంతియుతంగా ఉంటుంది. ప్రభుత్వం నాకు అప్పగించిన బాధ్యతల్ని సమర్ధంగా నిర్వహిస్తా" అని అన్నారు. అంతకుముందు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం జితేందర్‌ను డీజీపీ(సమన్వయం)గా నియమిస్తూ డీజీపీ(హెడ్ ఆఫ్ ది పోలీస్ ఫోర్స్)గా పూర్తి అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఈ క్రమంలో ఇప్పటివరకు డీజీపీగా పనిచేసిన రవిగుప్తాను హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. గతంలోనూ రవిగుప్తా అదనపు డీజీపీ హోదాలో ఈ బాధ్యతలను నిర్వర్తించడం విశేషం. మరోవైపు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్‌కు ప్రభుత్వం ఇంకో బాధ్యతను అప్పగించింది. జితేందర్ డీజీపీగా నియమితులు కావడంతో ఆయన సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం జితేందర్‌ను డీజీపీ(సమన్వయం)గా నియమిస్తూ డీజీపీ(హెడ్ ఆఫ్ ది పోలీస్ ఫోర్స్)గా పూర్తి అదనపు బాధ్యతల్ని అప్పగించింది. ఈ క్రమంలో ఇప్పటివరకు డీజీపీగా పనిచేసిన రవిగుప్తాను హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. గతంలోనూ రవిగుప్తా అదనపు డీజీపీ హోదాలో ఈ బాధ్యతలను నిర్వర్తించడం విశేషం. మరోవైపు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్‌కు ప్రభుత్వం ఇంకో బాధ్యతను అప్పగించింది. జితేందర్ డీజీపీగా నియమితులు కావడంతో ఆయన ఇప్పటివరకు పర్యవేక్షించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ విభాగానికి సీవీ ఆనంద్‌ను పూర్తి అదనపు బాధ్యతల్లో నియమించింది. అలాగే పలువురు ఐపీఎస్‌లకు స్థానచలనం కలిగించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ విభాగానికి సీవీ ఆనంద్‌ను పూర్తి అదనపు బాధ్యతల్లో నియమించింది. అలాగే పలువురు ఐపీఎస్‌లకు స్థానచలనం కలిగించింది.

# మానవతతో భూ పరిహారం

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**

'ప్రాంతీయ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి వీలుగా సాధ్యమైనంత త్వరగా ఒప్పందం చేసుకోవాలి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ఎన్‌హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం చేసుకోవటానికి అవసరమైన ప్రక్రియ చేపట్టాలి. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను వేర్వేరుగా చూడొద్దని, రెండింటికీ కలిపి ఒకే నంబరు కేటాయించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఇటీవల కోరగా.. సూత్రప్రాయంగా ఆమోదించారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. ఉత్తర భాగానికి భూసేకరణలో ఉన్న ఆటంకాల గురించి ఆయన ప్రశ్నించారు. 'ఎలైన్‌మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించటంతో స్టే ఇచ్చింది' అని యాదాద్రి-భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం కౌంటర్ దాఖలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నాగ్‌పుర్-విజయవాడ కారిడార్ పరిధిలో ఖమ్మం జిల్లాలో భూసేకరణ పరిస్థితిపై రేవంత్ ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల నుంచి రహదారి నిర్మించాల్సి ఉందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ 'నాగ్‌పుర్-విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీస్ రోడ్లు నిర్మించాలి. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అండర్‌పాస్‌లు నిర్మించాలి' అని కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్‌హెచ్ఏఐ(ప్రాజెక్టు) సభ్యుడు అనిల్ చౌధరి తెలిపారు. జాతీయ రహదారుల వెంట పొలాలకు వ్యవసాయ వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా గ్రావెల్ రోడ్లు నిర్మించాలన్న ప్రతిపాదన సమావేశంలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని అనిల్ చౌధరి చెప్పారు. గ్రావెల్ రహదారి నిర్మాణంతో రైతులకు ఉపయోగపడటంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకూ ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

అటవీశాఖకు భూములు బదలాయించాలి...

'అటవీ భూముల మీదుగా జాతీయ రహదారులు నిర్మించాల్సి వచ్చిన సందర్భాల్లో ఆ శాఖకు ప్రత్యామ్నాయ భూములను బదలాయించిన తర్వాతే పనులు చేపట్టాలి. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, నాగ్‌పుర్-విజయవాడ కారిడార్ రహదారులకు అటవీశాఖ కోల్పోయే భూములకు ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలి' అని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ఆయన చేసిన సూచనకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సానుకూలంగా స్పందించారు. 'హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూసేకరణ పూర్తయినందువల్ల రెండు నెలల్లో పనులు చేపట్టాలి' అని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరగా.. అందుకు అనిల్ చౌధరి సమ్మతించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి, ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు శేషాద్రి, మాణిక్‌రాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియాల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీశ్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**

ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ - ఐఐటీ హైదరాబాద్ సహకారంతో మైనింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బుధవారం సచివాలయంలో ఆయనతో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మూర్తి, మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎలిశెట్టి మోహన్ సమావేశమై చర్చించారు. బ్యాటరీలలో వినియోగించే లిథియం వంటి కీలక ఖనిజాల ఉత్పాదన భారత్‌లో ఆశించిన మేర జరగడం లేదని వారు చెప్పారు. వాటి ఉత్పత్తికి ప్రోత్సాహక పథకాలు అమలు చేస్తే.. దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కీలక ఖనిజాల అంశంపై ఐఐటీ హైదరాబాద్, మోనాష్ యూనివర్సిటీ భాగస్వాములుగా పరిశోధనలు చేస్తున్నాయని వివరించారు. సింగరేణి గనుల వద్ద విద్యుత్ నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చని చెప్పారు. ఇందుకు సింగరేణి నుంచి పూర్తి సహకారం కావాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన పంపులను ఉపయోగించి పగటిపూట విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న సమయాల్లో రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పాదన చేయవచ్చని తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. కొత్తగా ఏర్పాటుకానున్న స్కిల్ యూనివర్సిటీతో ఐఐటీ హైదరాబాద్ భాగస్వామ్యం అయ్యేందుకు ఆసక్తి చూపుతోందని ప్రొఫెసర్ మూర్తి ఉప ముఖ్యమంత్రికి చెప్పారు. భట్టి స్పందిస్తూ రాష్ట్రానికి మేలు చేసే ఏ అంశానికైనా ప్రభుత్వం మద్దతిస్తుందని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు

**అక్షరవిజేత తెలంగాణ**
**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు బోధించనున్నట్లు మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు 'అమ్మ మాట- అంగన్‌వాడీ బాట' పేరుతో జులై 15 నుంచి వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బుధవారమిక్కడ అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భద్రత, దత్తత, చైల్డ్‌కేర్ అంశాలపై శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతివెస్లీతో కలిసి జిల్లా సంక్షేమాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా యునెస్కో సహకారంతో రూపొందించిన న్యూట్రిషియన్ ఛాంపియన్ పుస్తకం, న్యూట్రిషియన్ కిట్లను ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాసిరకం సరకుల కట్టడికి క్షేత్రస్థాయి అధికారులు "రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలి. భవనాలకు పెయింటింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి. చిన్నారులకు దేశంలోనే తొలిసారిగా త్వరలో యూనిఫాంలు అందిస్తాం. తెలంగాణను పోషకాహారలోప రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి పేర్కొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం జూలై 11,2024

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందిని.



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సభ్యుడు కుక్కముడి వీరయ్యకు పార్టీ కల్పించిన ప్రమాద భీమా ద్వారా వచ్చిన రూ. 2 లక్షల చెక్కును బుధవారం నామిని పార్వతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, కృష్ణ, వాజీద్ పాషా, మైబెల్లి, మురళి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే రోగాలను అరికట్టవచ్చు

### మండల అభివృద్ధి అధికారి రియాజుద్దీన్



అక్షరవిజేత,టేక్మాల్ :
మండల కేంద్రమైన టేక్మాల్ లో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రియాజుద్దీన్, పంచాయతీ ఈవో కమలాబాయి ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికి కాలువలు, వీధులు శుభ్రం చేయడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మీ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు తద్వారా విష జ్వరాలు అంటువ్యాధులకు కారణమైన దోమలు ఈగలు పెరగకుండా ఉంటాయని అన్నారు, ముఖ్యంగా ఇండ్ల వద్ద ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాదులు రాకుండా అడ్డుకట్ట వేయగలమని ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఈత చెట్లను దుస్వంచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



అక్షర విజేత పెబ్బేర్
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో గౌడ కులస్తులకు ఉపాధినిస్తున్న ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని, కేసు నమోదు చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు కె. రాజశేఖర్ గౌడ్ ఎక్సైజ్ అధికారులను కోరారు.ధ్వంసం చేసిన ఈత చెట్లను తాటి చెట్లను స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు కానిస్టేబుల్స్ బీరన్న విష్ణు, చంద్రశేఖర్,షరీఫ్,నాగరాణి,స్థానిక గౌడ సంఘం నాయకులు వెంకటస్వామి గౌడ్, వేణు గౌడ్ రాజు గౌడ్,హనుమన్న,చిరంజీవి, చంద్రయ్య,చిన్న ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాలకు అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్

# జంగా రాఘవరెడ్డిని కలిసిన గుడి

### - త్వరలో పనిచేసే కార్యకర్తలకు మరిన్ని పదవులు

### - గుడి వంశీధర్ రెడ్డి



అక్షరవిజేత,రఘునాథపల్లి :
తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డిని హైదరాబాదులో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ పరిశ్రమ భవన్లో లింగాల గణపురం జడ్పిటిసి మాజీ తాజా సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తు మనదే ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయండి.చేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని గుడి వంశీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివ కుమార్ గుప్తా,బసవని అనిల్ గౌడ్ అనంతుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన:





అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలం, కున్సి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది అని షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# రైతు భరోసా పథకంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి విస్తృత సమావేశయి

### -విధి విధానాల కోసమే ప్రజాభిప్రాయసేకరణ -క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యక్షుడు బట్టి విక్రమార్క

### -నాలుగు గోడల మధ్య నిర్ణయాలు సరికాదు క్యాబినెట్ కమిటీ సభ్యుడు పొంగులేటి

### -తప్పుడు కథనాలు నమ్మవద్దు క్యాబినెట్ కమిటీ సభ్యుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల






అక్షర విజేత ఖమ్మం టౌన్ :– ఈరోజు ఖమ్మం నూతన కలెక్టరేట్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగినది ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల , బట్టి విక్రమార్క,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామిరెడ్డి పాల్గొన్నారు ఈ విస్తృత స్థాయి సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు క్యాబినెట్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతుల అభిప్రాయ సేకరణ కొరకు విధివిధానాల రూపకల్పన కోసం పంటల పెట్టుబడి సాయం కోసం ఈ సమావేశం నిర్వహించను అయినది. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని ఈ నెలలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నట్లు చెప్పారు ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉన్నదని రైతుల ఆలోచన ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళుతుందని రైతుల నుండి వచ్చే ప్రతి సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రజాభిప్రాయాలు లేకుండానే నాలుగు గోడల మధ్య నిర్ణయాలు సరికాదన్నారు గత ప్రభుత్వ పాలకులు తీసుకున్న నిర్ణయాలు ప్రజలపై బలవంతంగా రుద్దారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో అలాంటి పరిస్థితి లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ప్రజల వివిధ రూపాలలో కడుతున్న డబ్బేనని మంత్రి పొంగిలేటి పేర్కొన్నారు రాష్ట్రమంతటా అన్ని ఉమ్మడి జిల్లాల్లో ప్రజాభి ప్రా యాలను సేకరిస్తూ ప్రజల మనోగతాన్ని అసెంబ్లీలో చర్చకు పెడతామని మంత్రి తెలిపారు ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉన్నదని రైతుల ఆలోచన ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళుతుందని రైతుల నుండి వచ్చే ప్రతి సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రజాభిప్రాయాలు లేకుండానే నాలుగు గోడల మధ్య నిర్ణయాలు సరికాదన్నారు గత ప్రభుత్వ పాలకులు తీసుకున్న నిర్ణయాలు ప్రజలపై బలవంతంగా రుద్దారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో అలాంటి పరిస్థితి లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ప్రజల వివిధ రూపాలలో కడుతున్న డబ్బేనని మంత్రి పొంగిలేటి పేర్కొన్నారు రాష్ట్రమంతటా అన్ని ఉమ్మడి జిల్లాల్లో ప్రజాభి ప్రా యాలను సేకరిస్తూ ప్రజల మనోగతాన్ని అసెంబ్లీలో చర్చకు పెడతామని మంత్రి తెలిపారు

వ్యవసాయ శాఖ మంత్రి మరియు క్యాబినెట్ కమిటీసభ్యుడు తుమ్మలనాగేశ్వరావు మాట్లాడుతూ –

గత ప్రభుత్వ హయాంలో అమలైన రైతుబంధు పథకంలోని లోపాలను దానివల్ల జరిగిన ఆర్థిక నష్టం అందరి కళ్ళ ముందు ఉన్నాయన్నారు నిజమైన రైతులు కష్టపడే సన్న, చిన్న కారు రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు ఇప్పటివరకు రైతు భరోసా విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అన్నారు అప్పటివరకు వివిధ మీడియాలలో వచ్చే తప్పుడు కథనాలను నమ్మవద్దని మంత్రి తుమ్మల సూచించారు

వ్యవసాయ శాఖ మంత్రి మరియు క్యాబినెట్ కమిటీసభ్యుడు తుమ్మలనాగేశ్వరావు మాట్లాడుతూ –

గత ప్రభుత్వ హయాంలో అమలైన రైతుబంధు పథకంలోని లోపాలను దానివల్ల జరిగిన ఆర్థిక నష్టం అందరి కళ్ళ ముందు ఉన్నాయన్నారు నిజమైన రైతులు కష్టపడే సన్న, చిన్న కారు రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు ఇప్పటివరకు రైతు భరోసా విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు అన్నారు అప్పటివరకు వివిధ మీడియాలలో వచ్చే తప్పుడు కథనాలను నమ్మవద్దని మంత్రి తుమ్మల సూచించారు

# కాంగ్రెస్ పార్టీ నాయకుని మాతృమూర్తి కి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు-



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రావణ్ కుమార్ మాతృమూర్తి బోడ కాంతమ్మ నగరంలోని గోపాలపురంలో గుండెపోటుతో మృతి చెందింది. ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... బోడ శ్రావణ్ కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్, గడల నరేంద్ర నాయుడు, జర్నలిస్టు బండి కుమార్, చిన్న బాబు, రంజిత్, కాపూరి శ్రీను, నరేష్, తూల్లూరి నవీన్, తదితరులున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు



అక్షరవిజేత,నర్సంపేట టౌన్ :
నర్సంపేట మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ గా పాల్వాయి శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు శు భాకాంక్షలు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన పథకాలను తన వంతు బాధ్యతగా మరియు నియోజకవర్గంలోని రైతులు సమస్యల పట్ల స్పందించి ప్రభుత్వ పనితీరును ప్రజల్లో తీసుకెళ్లాలని. ప్రజల మన్ననలు పొందాలని అభినందించారు.
కార్యక్రమాల్లో దళిత రత్న కళ్ళేపల్లి ప్రణయ్ దీప్ రాష్ట్ర ప్రజాసంఘాల ప్రతినిధి మహజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావేద్ ముస్లిం సంఘాల ప్రతినిధి. సాంబరాజు మల్లేశం విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ,గుంటి వీర ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పట్టణం బొట్ల నరేష్ ఏబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి,పార్థసారథి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి,కుమ్మరి కుంట శ్రీకాంత్. కోమండ్ల భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నర్సంపేట,కుమార్ రవి అభిషేక్. రోహిత్ సందీప్ వినయ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు ,

# పిడిఎఫ్ బియ్యం మాఫియాకు డీలర్లే ఏజెంట్లు

## -వేలిముద్ర వెయ్..డబ్బులు పట్టేయ్

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్ డీలర్లే బియ్యం నాఫియా గ్యాంగ్ లకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్న క్రమంలో ఆ బియ్యాన్ని తినలేక జనం వేలిముద్ర వేసి డీలర్ల వద్ద డబ్బులు తీసుకుంటున్నారు. దీంతో డీలర్లే బియ్యం స్రబ్లింగ్ చేసే గ్యాంగ్ లకు ఏజెంట్గా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. గతంలో ఊరికి ఒక గ్రూపును ఏర్పాటు చేసుకొని బియ్యాన్ని కొనుగోలు చేసే బియ్యం మాఫియా కొత్త తరహాలో ఈ చర్యలకు పూనుకోవడం గమనార్హం. మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గల రేషన్ డీలర్లు బియ్యం స్మగ్లింగ్ చేసే మాఫియా గ్యాంగ్ లకు ఏజెంట్లుగా వ్యవహరించడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఈ దందా వెనుక అధికారులు, అధికార పార్టీ నేతలు ఆ మాఫియా గ్యాంగ్ కు వెన్నుదన్నుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి నుంచి నేరుగా సేకరించిన పిడిఎఫ్ బియ్యాన్ని మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులు మామూళ్లను దండుకుంటూ..ఈ దొడ్డి వ్యాపారానికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దందాను అరికట్టాలంటే స్మగ్లర్ల అవతారం ఎత్తిన రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్కైలాబ్ పేరే ప్రత్యేకత

## -70వ దశకంలో దేశమంతా వణికించిన స్కైలాబ్ పేరు

## -నేటితో స్కైలాబ్ కు 45 ఏండ్లు





అక్షర విజేత,చొప్పదండి:
అది అది 1979 జూలై 11 తేదీన స్కైలాబ్ అనే ఉపగ్రహం గతి తప్పిందని ఆధీనంలో లేకుండా కూలిపోనుందని దాని ప్రభావం జిల్లా పైన పడుతుందని అప్పట్లో రేడియోలో వార్త పత్రికల్లో కథనాలు వచ్చాయి దీంతో ప్రజలంతా భయాందోళనలకు గురై చనిపోతామని ఉన్నప్పుడే అనుభవించాలని విందులు వినోదాలు అని చేసుకున్నారు కొందరైతే చనిపోతున్నామని కన్నీళ్లు పెట్టుకున్నారు విలువైన వస్తువులను బావులు గోతులలో గోడలలో భద్రపరుచుకున్నారు కొందరైతే తక్కువ ధరలకే అన్ని అమ్ముకున్నారు జల్సాలు చేసుకున్నారు కానీ 1979 జూలై 11న శాస్త్రవేత్తలు స్కైలాబ్ ఉపగ్రహాన్ని సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి సముద్రంలో కూలిపోయేటట్లు చేయడంతో దండం గడిచిందని ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. పునర్జన్మ లభించిందని అందరూ విందులు వినోదాలు చేసుకున్నారు

**ఆరోజు పుట్టిన వారంతా స్కైలాబ్ లయ్యారు**

దేశ ప్రజలంతా ఉపగ్రహం పూలుతుందని గడగడలాడిన రోజు పలువురు జన్మించడంతో వారందరికీ స్కైలాబ్ అని నామకరణం చేశారు. భయపడిన వారందరూ పునర్జన్మ అనుకుంటున్న సమయంలో పుట్టిన వారందరికీ స్కైలాబ్ అనే పేరు పెట్టారు వీరు పుట్టిన వేల బతికి బయట పడ్డామని తీపి గుర్తుగా పేరు పెట్టడంతో ఇప్పటికీ గ్రామాల్లో స్కైలాబ్ అనే పేరు6 దర్శనమిస్తుంది జ్యోతిష్య శాస్త్ర రీత్యా మరికొందరు తమ పేరు చివర స్కైలాబ్ అని పెట్టుకున్నారు

**పేరులోనే ప్రత్యేకత**

ఊహ తెలిశాక నా పేరు స్కైలాబ్ ఎందుకు పెట్టారో అర్థం కాలేదునేను పుట్టిన రోజు ప్రపంచమే ఊపిరి పీల్చుకుందని తెలుసుకు న్నాక గర్వంగా అనిపించింది

**కందుల స్కైలాబ్ గౌడ్ మంగళపల్లి**

**గుర్తుగా ఉంటుందని ఆ పేరే పెట్టా**

స్కైలాబ్ సముద్రంలో పడిపోయిన రోజు నాకు కొడుకు పుట్టాడు అందుకే గుర్తుగా స్కైలాబ్ అని పేరు పెట్టా కొడుకు పుట్టకముందు బాగా భయపెట్టింద్రు మావోడు పుట్టి అందర్నీ బతికిచ్చాడని సంబరపడ్డ అప్పటి గురుతులు ఇంకా చెదిరిపోలే ఆడు పుట్టినరోజు నాడు ఏడాది గుర్తొస్తూనే ఉంది
కందుల చంద్రమ్మ మంగళపల్లి

# కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభ కరపత్రాలు ఆవిష్కరణ



అక్షరవిజేత,జైనూర్ :
జైనూర్ మండలంలో కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గార్ల సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేశారు ఈనెల 26న ఉట్నూర్ పట్టణంలోని తరిమెల నాగిరెడ్డి నగర్ లో సంస్మరణ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిఅన్నారు. అనంతరం జైనూరు మండలంలోని గ్రామీణ పేదల సంఘం కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కుటికెల శంకర్ బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవపంద రథసారథులు నిర్మాతలు భారత విప్లవ రథసారథులు అయినా కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు (1917-1984) తరిమెల నాగిరెడ్డి( 1917-1976) ఇద్దరు జులై నెలలో అమరులైనారు ఈ ఇద్దరు నాయకులు కూడా తన రాజకీయ జీవితాన్ని విద్యార్థి దశ నుండే ప్రారంభించారు. నాలుగు దశాబ్దాలపైగా పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. భూములు లేక చేసుకోవడానికి పని లేక అధిక ధరలతో నిరుద్యోగులు సామాన్య ప్రజలు దుర్భగ జీవితాలను గడుపుతున్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడుకుంటా ఈ సమస్యలేమి పరిష్కారం కావు. భూస్వామ్య వర్గానికి పెట్టుబడి దారి వర్గానికి సామ్రాజ్య వాదానికి సేవ చేస్తున్న ఈ పాలకవర్గాలు ప్రజల సమస్యలు పరిష్కరించవు భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి దున్నేవానికి భూమి కల్పించినప్పుడే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సీడం ధర్మ.సిడం రాజు. సిడం. కోడప జంగు.వేడ్మా దేవు. ఆత్రం గణేష్. తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్







అక్షర విజేత వేములవాడ
ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15 అవార్డు బాలనగర్ లో కౌన్సిలర్ కవిత సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు.
అనంతరం కౌన్సిలర్ ఇంట్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తేనీటి విందులో పాల్గొన్నారు.
అంగన్వాడి కేంద్రాన్ని సొంత భవనం మార్చండి 15వ వార్డు అంగన్ వాడి కేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని.. సొంత భవనం ఉన్నప్పటికీ భవన నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయని వెంటనే భవనానికి పూర్తిగా నిర్మాణ పనులు చేయించి అంగన్వాడి కేంద్రాన్ని సొంత భవనం ఉన్నప్పటికీ భవన నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయని వెంటనే భవనానికి పూర్తిగా నిర్మాణ పనులు చేయించి అంగన్వాడి కేంద్రానిసొంత భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తోపాటు కౌన్సిలర్లు ఉన్నారు.మ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తోపాటు కౌన్సిలర్లు ఉన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
STAY CONNECTED
విజేత
గురువారం జూలై 11,2024
హైదరాబాద్

# “నేను - కీర్తన” చిత్రం

**“కొంచెం కొంచెం గుడుగుడు గుంజమ్”**

**ఐటమ్ సాంగ్ కు అదిరిపోయే స్పందన!!**



అక్షరవిజేత, హైద్రాబాద్ :
చిమటా రమేష్ బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో రూపొందించిన “నేను కీర్తన” చిత్రం నుంచి విడుదలైన “కొంచెం కొంచెం గుడు గుడు గుంజం” లిరికల్ వీడియోకు సోషల్ మీడియాలో విశేష స్పందన లభిస్తోంది. ఈ లిరికల్ వీడియోను ప్రముఖ నటులు మురళీమోహన్ ఆవిష్కరించారు. అంచుల నాగేశ్వరరావుతో కలిసి చిమటా రమేష్ బాబు సాహిత్యం అందించిన ఈ పాటను హరి గుంట - లాస్య ప్రియ ఆలపించారు. ఎమ్.ఎల్.రాజా ఈ చిత్రానికి సంగీత సారధి. హీరో రమేష్ బాబు - రేణు ప్రియలపై ఈ ఐటమ్ సాంగ్ చిత్రీకరించారు!!
చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు (“సి.హెచ్.ఆర్”)ను దర్శకుడిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన “నేను-కీర్తన” చిత్రాన్ని అతి త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు!!
“బేబి’ దర్శకుడు సాయి రాజేష్ రిలీజ్ చేసిన సీతా కోకై” లిరికల్ వీడియోతోపాటు... జయభేరి అధినేత మురళీమోహన్ ఆవిష్కరించిన “కొంచెం కొంచెం గుడుగుడు గుంజం” లిరికల్ వీడియోకు కూడా అనూహ్యమైన స్పందన వస్తుండడం ఈ చిత్రం విజయంపై మా నమ్మకాన్ని మరింత పెంచింది” అంటూ ఈ రెండు పాటలను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. “నేను - కీర్తన” చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని” ఆయన అన్నారు!!
మల్టీ జోనర్ ఫిల్మ్ గా తెరకెక్కి, సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న “నేను కీర్తన” చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు... ఆరు రోప్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయని చిత్రబృందం చెబుతోంది!!
సంధ్య, జీవా, విజయరంగ రాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్ కుమార్ ఇతర ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఓ: ధీరజ్-అప్పాజీ,
డి.ఐ: భాను ప్రకాష్,
వి.ఎఫ్.ఎక్స్: నవీన్, ఎస్.ఎఫ్.ఎక్స్: ఎ. నవీన్ రెడ్డి,
పోరాటాలు: నూనె దేవరాజ్,
నృత్యాలు: అమిత్ కుమార్ - సి.హెచ్.ఆర్
పాటలు: సి.హెచ్.ఆర్ - అంచుల నాగేశ్వరరావు - శ్రీరాములు,
సంగీతం: ఎం.ఎల్.రాజా, ఛాయాగ్రహణం: కె. రమణ, కూర్పు: వినయ్ రెడ్డి బండారపు, సమర్పణ: చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ), నిర్మాత: చిమటా లక్ష్మికుమారి, రచన - దర్శకత్వం: చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్.)!!

# కాంగ్రెస్ పాలనలోగ్రామపంచాయతీ వర్కర్లు భిక్షాటన!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ వచ్చిన అప్పటి నుండి దుర్మార్గ పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చి గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు రాక శివంపేట గ్రామంలో ఇంటింటా మరియు షాపుల వద్ద తిరుగుతూ బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పెద్ద కోల అశోక్, అంతమోల్ల వసంత, సైదవ, భూమమ్మ, భాస్కర్, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో మండల ప్రజలు

## డేంజర్ బెల్ మోగిస్తున్న డెంగ్యూ

**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అధికారుల అవగాహన మరిచారా....?**

**ఎక్కడ చూసినా అపరిశుభ్రత**





అక్షరవిజేత బయ్యారం
డెంగీ జ్వరం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల వాసులను వెంటాడుతోంది .పట్టణ ప్రాంతాలతో పాటు ఏజెన్సీలోనూ రోజురోజుకు వ్యాధి తీవ్రత విస్తరిస్తోంది .డెంగీతో ఆసుపత్రులలో చేరే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పారిశుద్ధ్య నిర్వహణపై కొరవడిన అవగాహనతో ఏజెన్సీ ప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏజెన్సీలో డెంగీ విజృంభణ పారిశుద్ధ్య నిర్వహణ కొరవడిన ఫలితంగా డెంగీ విజృంభణ మండల కేంద్రానికి కుతవేటు దూరంలో ఉన్న జగ్నతండా,వెంకట్రాంపురం,సంగ్యతండా,చొక్లాతండా,బాలాజీపేట వంటి గ్రామాలలో డెంగీ వ్యాధితో పాటు సాధారణ జ్వరాల తీవ్రత క్రమంగా పెరుగుతుండటం కలకలం సృష్టిస్తోంది.జ్వరాల బారిన పడిన వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు.ఏజెన్సీలో వ్యాధి తీవ్రత క్రమంగా పెరుగుతోంది .క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి,రోగాలకు దారి తీస్తుంది.డెంగీ విజృంభిస్తుండటం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది.పల్లె ప్రగతి,పట్టణ ప్రగతితో పరిశుభ్రంగా మారిన పరిసరాలన్ని ఇప్పుడు మళ్లీ ఎప్పటి మాదిరిగా తయారై వ్యాధులు ప్రబలడానికి ప్రధాన కారణమవుతున్నాయి.పర్యవేక్షణ కరవు అయ్యాయి.మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో అపరిశుభ్రత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.అధికారుల పర్యవేక్షణ కూడా సాఫీగా సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తద్వారా వ్యాధిగ్రస్థులకు రోజుకు పదులు సంఖ్యలో డెంగీ వ్యాధిగ్రస్థులు దావఖానాలకు క్యూ కడుతున్నారు.క్షేత్ర స్థాయిలో విధుల నిర్వహణకు ఎందుకు విఫలం అవుతున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.డెంగీ,మలేరియా వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలోనూ స్పష్టత కనిపించడం లేదు.ఏజెన్సీలో తమ బాధను ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆవేదన బాధితుల్లో వ్యక్తమవుతుంది.వ్యాధితీవ్రత పెరుగుతున్నా అంటి ముట్టనట్లుగా పాలన సంబంధిత అధికారులు యంత్రాంగం వ్యవహరించడం పలు రకాల విమర్శలకు తావిస్తోంది. పరిస్థితి విషమించకముందే నివారణ చర్యలపై దృష్టి సారించాల్సి ఉంది.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

## కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి

**- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి**
**- సీఐటీయూ ఆఫీస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ- వినతి పత్రం**
**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**







అక్షరవిజేత, సంగారెడ్డి:
కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కార్మికులకు అందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సిఐటి ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక సీఐటీయూ ఆఫీస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినాక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా సంకీర్ణ ప్రభుత్వంలో కూడా బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమం కార్మికుల సంక్షేమం కాకుండా పెట్టుబడుదాల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. ఐటీ రంగంలో నాలుగు సంవత్సరాల వరకు ఎలాంటి కార్మిక చట్టాలు వర్తించవని కేంద్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం చాలా దుర్మార్గం అన్నారు. ఇంతకుముందు ఎవరైనా పిఎఫ్ డబ్బులు కట్టకపోతే 25 శాతం పెనాల్టీ ఉండేది కానీ ఈ కేంద్ర ప్రభుత్వం ఐదు శాతానికి ఫినాల్టీని తగ్గించిందన్నారు. అంటే పెట్టుబడిదారులు బడా కార్పొరేట్ల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. సంపద సృష్టించే కార్మిక వర్గం గురించి ఈ ప్రభుత్వం అస్సలు ఆలోచన చేయడం లేదు. సమాజంలో పెరుగుతున్న దరఖా ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉన్న ఎక్కడ అమలు జరగడం లేదు అన్నారు అంగన్వాడి ఆశ మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులను తక్షణమే పరిమితం చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపెన్నారు యూనియన్ నాయకులు మల్లేష్ శ్రీనివాస్ బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యూనియన్ నాయకులు శ్రీనివాస్ జనార్దన్ సంజీవరావు, అంగన్వాడి యూనియన్ నాయకులు మంజుల ఇందిరా లక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద లావణ్య మున్సిపల్ యూనియన్ నాయకులు మనీష్ ,రవి శ్రీను అంజయ్య బస్సు డ్రైవర్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ ఎండి మైబూబ్ డివైఎఫ్ఐ నాయకులు అనిల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ఆశీస్సులు అందుకున్న బమ్మిడి శ్రీనివాస్ యాదవ్

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, సన్మానించి పూల బొకేను అందించి మంత్రి తుమ్మల ఆశీస్సులు, ఆశీర్వాదాలు అందుకున్నారు.



ఈకార్యక్రమంలో తుమ్మల ముఖ్య అనుచరుడు సాధు రమేష్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, యలగొండ స్వామి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.ఈకార్యక్రమంలో తుమ్మల ముఖ్య అనుచరుడు సాధు రమేష్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, యలగొండ స్వామి, కమతం రామకృష్ణ, యలగొండ స్వామి, కమతం రామకృష్ణ, 14వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం.



అక్షర విజేత మందమర్రి

మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి . వచ్చిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్ లో కాంగ్రెస్ నాయకులు సతుకు.సుదర్శన్లు మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే తరాలకు మంచి ఆక్సిజన్ అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో భూగోళం వేడెక్కుతుందని తద్వారా మనుషులు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడే అవకాశం ఉందా అని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది అని పేర్కొన్నారు వర్షాలు సమృద్ధిగా కురవాలన్న వాతావరణం బాగుండాలన్న మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మందమరి మున్సిపాలిటీ ప్రభుత్వం లక్ష 7వేల మొక్కలను టార్గెట్గా నిర్ణయించిందని కమిషనర్ తెలిపారు. ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషిని సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్ర శ్రీనివాస్ వాసాల లింగయ్య జాడి ముకుంద సకినాలశంకర్ ఉప్పులేటి నరేష్ అబ్బు సంతోష్ కుమార్ పాత్రికేయులు. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి గ్రామంలో ఆరోగ్య పట్ల అవగాహన కార్యక్రమం



అక్షరవిజేత,టేక్మాల్ :

టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా బుధవారం సదరం క్యాంపు నిర్వహించారు.ఇందులో భాగంగా మురికికుంటలో నీరు నిలవకుండా జాగ్రత్త పడటం వలన డెంగ్యూ మలేరియా వ్యాధులు అరికట్టడానికి పరిసరముల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్యను ఊరి ప్రజలకు తెలియజేశారు.ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు సర్వే చేసి ఎక్కడైతే జ్వరముతోగానీ, మలేరియ తోగాని బాధపడుతున్న వ్యక్తులు ఉంటే ఆస్పత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫిక్ అహ్మద్,మండల ఆరోగ్య విస్తరణ అధికారి పి సుగుణాకర్, ఏఎన్ఎంలు నవీన,అనసూయ,ఆశా కార్యకర్త పాల్గొన్నారు..

## పీర్ల మసీదు నిర్మాణం కోసం విరాళం అందజేత



అక్షర విజేత దేవరకద్ర

మొహరం పండుగ సందర్భంగా గోపన్ పల్లి గ్రామానికి చెందిన దేవరకద్ర మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కోట్ల అక్షయ్ రెడ్డి పీర్ల ఉత్సవ కమిటీ కోరిక మేరకు పీర్ల మసీదు నిర్మాణా నికి 20000 రూపాయలు అందచేశా రు. ఈ సందర్భంగా అక్షయ్ మాట్లాడుతూ మా గ్రామంలో ఏండ్ల నుండి మొహరం పండుగను హిందూ ,ముస్లిం లు కలసి మెలిసి చేసు కోవడం వల్ల వారి మధ్య ఐక్యత భావం ఏర్పడుతుందని అన్నారు . అక్షయ్ రెడ్డి నీ పీర్ల ఉత్సవ కమిటీ మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

ముస్లిం లు కలసి మెలిసి చేసు కోవడం వల్ల వారి మధ్య ఐక్యత భావం ఏర్పడుతుందని అన్నారు . అక్షయ్ రెడ్డి నీ పీర్ల ఉత్సవ కమిటీ మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

# విద్యార్థులు క్షణికావేశాలతో మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదు

## మొబైల్ ఫోన్లకు బానిస కాకూడదు సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివనగర్ మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,సీజనల్ వ్యాధులతో బాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమేనని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఆస్మా తెలిపారు. ఈ కార్యక్రమానికి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి. రమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నామని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు ఉంటాయని అందుకు తగు విధంగా మానసిక పరిపక్వత తయారవ్వాలి సూచించారు. అంతేకాకుండా ఈ వయసులో మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని, అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావద్దని తెలిపారు.ఇటీవల ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో జరిపిన సర్వేల్లో ఇవే విషయాలు స్పష్టం చేశాయని ఈ యుక్త వయస్సులో ప్రేమలకు సైతం తావివ్వొద్దని అవి ఆకర్షణ మాత్రమేనని, ఈ వయస్సులో వచ్చే కొద్దిపాటి ఆలోచనలు మాత్రమేనని, ఆ ఆలోచనలను పక్కకు పెడుతూ చదువుపై దృష్టి పెట్టి లక్ష్యానికి చేరువ కావాలని అన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని మానసిక అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు. అలాగే ఎవరికైనా మానసిక ఆందోళనకు గురవుతే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యం పై దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అజ్మల్ ఖాన్ మాట్లాడుతూ వైద్యులు చెప్పిన విషయాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయని విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్,అధ్యాపకులు సుధాకర్,చంద్రశేఖర్,మల్లయ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలి ప్రభుత్వం ఆదుకోవాలి

**జర్నలిస్టుల సంక్షేమం కోసం సూపర్, హిట్స్ ,పథకాలను అమలు చేయాలి**

**జర్నలిస్టులకు ప్రత్యేక ఆరోగ్య బీమా కార్డు జారీ చేయాలి**

**సీనియర్ జర్నలిస్టులకు నెలకు కనీసం ఐదువేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీయూడబ్ల్యూజే ఐజేయూ విజ్ఞప్తి**



అక్షరా విజేత,తాండూరు :

పైన పేర్కొన్న అంశాలు ఆచరణ పద్యమైనవే కొత్త ప్రభుత్వం దృష్టి సాధించి నాణ్యమైన కోరికలు నెరవేర్చే దిశగా అడుగులు వేయాలి

జర్నలిస్టుల పిల్లలకు కేజీ నుంచి ఫ్రిజ్ వరకు ఉచితం విద్యను అందించాలి.

తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీయూడ్ల్యూజే ఐజేయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, అక్రిటేషన్ కమిటి సభ్యులు శ్రీనివాస్ చారి కోరారు. మంగళవారం హైదరాబాద్ లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శ్రీనివాస్ చారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని జర్నలిస్టులకు ప్రత్యేక ఆరోగ్య కార్డు జారీ ఆరోగ్య భీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే జర్నలిస్టులకు సాధారణ మరణం సంభవిస్తే 5 లక్షల ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం. అతని కుటుంబానికి అందజేయాలి.

అలాగే మూర్తి చెందిన జర్నలిస్టు కుటుంబానికి పదేళ్లపాటు నెలకు 5000 రూపాయలు జీవనం వృత్తిగా ఇవ్వాలిఅలాగే ఇళ్లులేని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులకు దాడులు చేస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకునేలా చూడాలని, ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు అందజేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఇందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ చారి తెలిపారు.

# కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

## కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి

## కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి, ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలి.





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించడం వేగం పెంచిందని ఆయన మండిపడ్డారు. కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్ల మూలంగా కార్మికుల పూర్తి స్థాయిలో నష్టపోతారని, ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్మికుల వేతనాలు మాత్రం అర్ధాకాలి నింపుకునేలా ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేయడం అంటే కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టి ఇవ్వటమేని ఆయన తెలిపారు. కార్మికులు పనిచేస్తున్న ప్రదేశంలో కనీసం కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలు బుద్ధి మార్చుకోవాలని ఆయన సూచించారు. అనేక సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, పర్మినెంట్, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ, సమ్మెలు, పోరాటాలు నిర్వహించిన ఫలితం లేదని తెలిపారు. కార్మికుల కోరికల దినంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికులకు న్యాయమైన కోరికలను అమలుపర్చి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, మున్సిపల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు పుష్ప, కార్మికులు అశోక్, శంకర్, అనిత, సంగీత, రాములు, శంకరయ్య, ఎల్లం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జులై 11,2024
హైదరాబాద్

## పెనుగోలు గుట్టల పైన వైద్య శిబిరం



అక్షర విజేత వాజేడు

వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి పెనుగోలు గుట్ట మంగళవారం రోజున ప్రయాణం చేశారు, వాగులు వంకలు దాటుతూ నడుము లోతు నీళ్లలో దాటి మరునాడు బుధవారం సాయంత్రం తిరిగి వైద్య శిబిరానికి చేరుకున్నారు,పెనుగోలు గుట్టల పైన వైద్య సిబ్బందితో కలిసి నీరసంగా ఉన్న వ్యక్తులకు సెలూన్ బాటిల్ పెట్టి మొదటి విడత దోమల మందు పిచికారి హౌస్ టు హౌస్ సర్వే చేసి నారు, వైద్య అధికారి తో పాటు వైద్య సిబ్బందిచిన్న వెంకటేశ్వర్లు,శేఖర్, రజనీకాంత్, లకం ప్రశాంత్, మరియువైద్య బృందానికి తోడుగా ఆశ కార్యకర్త సమ్మక్క గుమ్మడిదొడ్డి గ్రామస్తులు కారం ఆదినారాయణ, జజ్జరి అశోక్ వీరితో తోడుగా పెనుగోలు గ్రామస్తులు తోడుగా వెళ్లారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




అక్షర విజేత పిట్లం

ప్రాథమికోన్నత పాఠశాల గౌరారంలో గతంలో బదిలీపై వెళ్లిన టీచర్లను వీడ్కోల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాలలో గతంలో 12 సంవత్సరాలుగా పనిచేసినటు వంటి అబ్దుల్ రజాక్, భారతి బాయ్, 6 సంవత్సరాలుగా పనిచేసిన మంత్రి మధుసూదన్ ముగ్గురు టీచర్లు ప్రమోషన్ పై ఇతర పాఠశాలలకు వెళ్లడం జరిగింది, ఆ టీచర్ లందరికీ వారి యొక్క సేవలను కొనియాడుతూ గ్రామ ప్రజలు ,యువకులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ సిబ్బంది కృష్ణారెడ్డి ,ఎల్లయ్య, ధనుంజయ్ ,సంధ్యా రాణి , సంధ్య, గ్రామ పెద్దలు శంకర్ (మాజీ సర్పంచ్), చైర్మన్ గంగవ్వ ,జుపల్ల శంకర్ , రాజు మహేష్, వైస్ చైర్మన్ మైసయ్య, ఆ ప్రాంత కష్ట రిసోర్స్ పర్సన్ గోపాల్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. ((పిల్లలు బాధ తో కూడిన ఉపన్యాసం ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు)).

## ఇసుక అక్రమ రవాణాపై తాహాసిల్దార్ నిఘ



అక్షర విజేత మరిపెడ:-

చిన్నగూడూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా పై స్థానిక తాహాసిల్దార్ మహబూబ్ అలీ కన్నెర్ర చేసారు.ఒకటి రెండు ఇసుక కూపన్లపై అధిక ట్రిప్పులు తరలిస్తున్నట్టు తహాసిల్దార్ దృష్టికి రావడంతో సమస్యపై క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగింది. అనంతరం ఆ కార్యాలయ సిబ్బంది ని ఇసుక నడిచే ర్యాంపు వద్ద నియమించారు. అలాగే ఇసుక ట్రాక్టర్ల నెంబర్లు ట్రిప్పులతో సహా రిజిస్టర్ మెయింటినెన్స్ చేయాలని వారు సూచించారు.ఒకే ర్యాంపు నుండి ఇసుక నడిచేందుకు చర్యలు చేపట్టామని వేరే చోట నుండి అక్రమ ఇసుక రవాణా జరగకుండా కందకాలు తోవడం జరుగుతుందని తాహాసిల్దార్ మహబూబ్ ఆలీ తెలిపారు.

# మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

## వన మహోత్సవంపై సమీక్షలో కలెక్టర్ -సందీప్ కుమార్



అక్షర విజేత వేములవాడ

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం, దానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడం పై పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహోత్సవంలో భాగంగా నాటాలని పిలుపు నిచ్చారు. నాటిన మొక్కలకు తప్పకుండా జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. మొక్కలను నిత్యం పర్యవేక్షిస్తూ వాటిని సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలు ఇలా ఉన్నాయి. డీఆర్డీఓ శాఖకు 5,00,000 లక్షలు, అటవీ శాఖకు 1,00,000, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 50,000, వేములవాడ మున్సిపాలిటీ, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు 20 వేల చొప్పున, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖకు 10 వేల చొప్పున, విద్యాశాఖకు 6 వేలు, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, ఉద్యానవన శాఖకు 5 వేల చొప్పున, మైనింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖ, పరిశ్రమల శాఖ, దేవదాయ శాఖ, సెస్ మైనార్టీ సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖకు వెయ్యి చొప్పున మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణయించారు. మొత్తం 7,58,000 గా లక్ష్యాన్ని నిర్ణయించామని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, డీఈవో రమేష్ కుమార్, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి జితేందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జ్యోతి, డీఏఓ భాస్కర్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, డీఎంహెచ్ఓ సుమన్ మోహన్ రావు, నీటి పారుదల శాఖ ఈఈ సంత్ ప్రకాశ్ రావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, మైనార్టీ సంక్షేమ శాఖ ఓఎస్డీ సర్వర్ మియా, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్స్ డే లో భాగంగా సి.ఐ.టి.యు వినతి పత్రం అందజేత




అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు :

శ్రీశైలం మండలం సున్నిపెంట .ఐ.టి.యు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే పిలుపులో భాగంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి సి.ఐ.టి.యు యొక్క డిమాండ్స్ గురించి ఏ.ఎస్.ఓ. బాల లక్ష్మయ్య కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు మరియు సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో గత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా, కార్పోరేట్లకు అనుకులంగా పనిచేశాయి. అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, అటవీ శాఖ,నేషనల్ హెల్త్ మిషన్, వెలుగు, ఉపాధి హామి, మెప్మా, సమగ్ర శిక్షా ఆయుష్, గ్రామపంచాయతీ, మున్సిపల్, స్వచ్ఛభారత్, సేంద్రీయ వ్యవసాయం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించగపోగ,కనీస వేతనాలు చెల్లించలేదు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలిపివేసింది అన్ని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, కంటింజెంట్, పార్ట్ టైం, గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయకపోగా నూతన పెన్షన్ స్కీం తీసుకుని వచ్చింది. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రయివేటికరణ చేయుటకు మొగ్గుచుపుతున్నది. ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు, కంద, కొబ్బరి వోలుపు మరియు దింపు, కార్మికులకు ఎటువంటి సంక్షేమ బోర్డులు తీసుకుని రాలేదు. కావున నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మా యొక్క డిమాండ్స్ పరిష్కరించాలి. లేబర్ కోడు వెంటనే రద్దు చేయాలి.ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణ పథకం నేషనల్ మోనిటైజేషన్ ఆప్లిప్లైన్ లను ఆపాలి.ప్రభుత్వ కార్మికులకు కనీస వేతనాలు నెలకు రూ.26000/- చొప్పున నిర్ణయించి అమలు చేయాలి. పెన్షన్ లాంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో డి.మల్లి, నాగ వెంకటేశ్వర్లు, జంగయ్య,నారాయణ ,వెంకటస్వామి, ప్రభాకర్,శ్రీను,రంగస్వామి, నాగేశ్వరరావు, పవన్ రెడ్డి, ఆవులయ్య,చిన్న వెంకటరమణయ్య, మౌలాలి, భీమ లింగడు, మురళి,బాలరాజు,నారాయణ,హనుమంత రెడ్డి,పెద్ద గంగులు,మనోహర్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ పాలెంలో లోకాయుక్తా అధికారి పర్యటన

### పూర్వం అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ అదే స్థలంలో నేషనల్ హైవేకు అనుమతి

### గతంలో బద్రు నాయక్ ఫిర్యాదు మేరకు అక్రమార్కులకు ఫైన్

### అధికారుల సమన్వయ లోపం తోనే సమస్యలు





అక్షర విజేత ఖమ్మం :- మండలంలోని చింత గుర్తి, కోయ చెలక రెవెన్యూ గ్రామాల పరిధిలోని పీర్ల గుట్టను అనుమతులకు మించి అక్రమంగా తవ్వి , మట్టిని తరలించుకొని పోతున్న విషయమై వచ్చిన ఫిర్యాదు పై గతంలో నే విచారణ తలపెట్టిన లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యు కోషి బుధవారం నాడు రఘునాథపాలెం మండలంలో మరోసారి పర్యటించారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉండగా , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ చేసిన ఫిర్యాదులపై విచారణ జరిపిన సందర్భంగా ఫైన్ విధించిన ఉదంతం విధితమే . ప్రభుత్వం మారిన మారని అక్రమార్కుల వైఖరి , అధికారుల సమన్వయ లోపం కారణంగా నేషనల్ హైవే కోసం పీర్ల గుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు పక్క దారి పడుతున్న విషయమై మరోసారి విచారణ నిర్వహించడానికి రఘునాథపాలెం మండలం లో పర్యటించి , ఆయన విచారణ చేపట్టారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ , ఏడి మైన్స్ , మండల తాసిల్దార్ , సర్వేయర్ లు వెంట రాగా లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యూకొషి విచారణ తలపెట్టారు. స్థానిక వివిధ శాఖ అధికారులు ఎక్కడ నుంచి ఎక్కడ వరకు అనుమతులు ఇచ్చారు ? అనే విషయంపై స్పష్టంగా వివరణలు ఇవ్వకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా అనుమతి ఇచ్చిన చోట కాకుండా మరోచోట త్ర వ్వకాలు జరగకుండా ,సరిహద్దులను నిర్ణయించి , చెక్ పోస్ట్ లను ను ఏర్పాటు చేయాలని తన వెంట వచ్చిన అధికారులను ఆయన సూచించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రూ నాయక్ మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు మట్టి మాఫియాగా తయారై , ఒక చోటా అనుమతులు తీసుకొని మరోచోట అక్రమంగా మట్టిని త్రవ్వుతూ తరలించు కొని పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు సమన్వయ లోపంతో మిన్న కుండి పోతున్నారని విమర్శించారు. గతంలోనే ఫైన్ వేసినప్పటికీ , నేషనల్ హైవేకు అప్పగించిన అక్రమార్కుల వైఖరి ఏ మాత్రం మారలేదని , లోకాయుక్త తో పాటు స్థానిక మైన్స్ , సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ , తాసిల్దార్ వంటి అధికారులు దీనిపై దృష్టి సారించి , తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడి సమస్యలను పరిష్కరించకుండా కొత్తా గా అనుమతులు మంజూరు చేయకూడదని పేర్కొన్నారు . ఇదిలా ఉండగా ఇక్కడ తమకు భూములు ఉండగా తమ భూముల్లో కూడా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని , సరిహద్దులను నిర్ణయించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఫలితంగా తాము అనేక సమస్యలు ఎదుర్కోవటంతో పాటు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తూ బాధితులు ఖాజా అబ్దుల్ రెహమాన్ , జావిద్ పాషా , జూనెద్ పాషా , ముజా హిద్ పాషా, వహీద్ పాషా లు లోకాయుక్త విచారణ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ , ఉపేంద్ర బాయి, డి. నాగేశ్వరరావు, షేక్.నజిమా , కిషన్ నాయక్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ పాల్గొన్నారు.






## స్వయం సహాయక గ్రూప్ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు



అక్షర విజేత, మోర్తాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం సహాయక గ్రూప్ మహిళలకు జీవనోపాధితోపాటు ఉన్నత స్థాయికి ఎదిగేలా పథకాలు అమలు చేసి అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, స్వయం సహాయక గ్రూప్ మహిళలకు వరాల జల్లు కురిపించారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘ గ్రూపు మహిళలకు మహిళ శక్తి పథకం కింద, వాడి పశువులు, దేశవాళీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక గ్రూప్ మహిళల అభివృద్ధికై సీఎం ఇచ్చిన మాట మేరకు స్త్రీనిధి కిందమహిళల వాటి నిర్వహణకై బ్యాంకుల ద్వారా, స్త్రీనిధి ద్వారా, మహిళ సమాఖ్య ద్వారా రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మన నిజాంబాద్ జిల్లాలో జిల్లాల వారీగా మహిళా సంఘాల్లో అర్హులైన వారిని ఎంపిక చేయాలని సీ.ఎం. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ సైతం జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. త్వరలోనే స్వయం సహాయక గ్రూపు మహిళలకు మహిళా శక్తి పథకం ద్వారా అమలు చేసిన ప్రతి ఒక పథకాన్ని త్వరలోనే అమలు చేసి అందిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




అక్షర విజేత, మోర్తాడ్ : ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు లోలపు రమేష్ ఆద్వర్యంలో తహసీల్దార్ ఎం.డి యూసుఫ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, ప్రతి పంటలకు 500 రూపాయల బోనస్, కౌలు రైతులకు సైతం ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఆరు నెలలు గడిచిపోయినప్పటికీ ఇప్పటివరకు రైతులకు అందించిన దాఖలు లేవని ఆయన విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు రైతుబంధు గానీ, రైతు రుణమాఫీ గాని, రైతులు యాసంగిలో పండించిన గత పంటలకు బోనస్ రైతులకుఇవ్వలేదని ఆయన ఆరోపించారు. రైతుల సంక్షేమం పట్ల సీ.ఎం. రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి అందించాలన్నారు. రైతు కూలీలకు, కౌలురైతులకు సైతం పథకాలను అందిస్తామని చెప్పి అందించడం లేదన్నారు. వారికి సైతం పథకాలను అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి రంజిత్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాయకుడి గంగారెడ్డి, లోలపు సంజీవ్, అయిన్ల లింగారెడ్డి, దాసరి లింబాద్రి, జక్కు భూమేశ్వర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి రవీందర్ రావు



అక్షర విజేత ,ఖానాపురం
ఖానాపూర్ మండల్ అశోక్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరై మొక్కలు నాటారు రవీందర్ రావు మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలని మొక్కలు నాటుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు పర్యావరణ సమతుల్యం చేయడంలో మొక్కలు కీలకపాత్ర అని అన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ ఎస్ ఓ మేనక , అధ్యాపక బృందం, విద్యార్థినీలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్జి శ్రీనివాస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి మోహన్ అచ్యుత్ సెల్ అధ్యక్షుడు జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారుకు వినతి పత్రం అందజేసిన తెలంగాణ సమగ్ర శిక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా శాఖ



అక్షర విజేత, రాయికల్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తిగత సలహాదారైనా వేం నరేందర్ రెడ్డి కి హైదరాబాదులో ఆయన నివాసంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సిఫారసుతో తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్ వినపత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షణ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ సమగ్ర శిక్షణ అభియాన్లో గత 15 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మినిమం ఫే స్కేలు అమలు చేయాలని, తద్వారా రెగ్యులరైజేషన్ చేయాలని, విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగాల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించే విధంగా వినతులతో కూడిన పత్రాన్ని అందజేశామని , ఈ సందర్భంగా కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ తరఫున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమగ్ర శిక్షణ అభియాన్ డిమాండ్లు, సమస్యలను సాధ్యసాధ్యాలను పరిశీలించాలని లెటర్ ద్వారా సిఫారసు చేసినందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి కి సమగ్ర శిక్ష అభియాన్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గురుకుల రవీందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలనె రియల్ ఎస్టేట్ మాఫియా మాయంచేసింది అచేతనలో ప్రభుత్వ అధికారులు





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ మండలం పెద్దమ్మ తాండ కాగజ్ మద్దూరు శివారులోని సర్వేనెంబర్ 139/50 లొ 22 ఎకరాల 30 గుంటల భూమిని పరకాల ప్రభాకర్ అనె వ్యక్తి కొనుగోలు చేసి అక్కడ ఉన్న ప్రభుత్వ పాత పాఠశాల భవనాలను రాత్రికి రాత్రే కూల్చివేశరని గ్రామస్తులు విలేకరులతొ తెలియ జేశారు. అలాగే సర్వే నెంబర్ 139/18 లొ 5 ఎకరాలు ప్రభుత్వ భూమిని పరకాల ప్రభాకర్ అక్రమంగ కబ్జా చేసాడని వారు ఆరోపించారు. పాఠశాల కూల్చివేతను అడ్డుకున్న తాండవాసులపై దాడిచేసి వారిపై అక్రమంగా కేసులు భనాయించారని తెలిపారు. బుధవారం నాడు ఈ భూమిని సర్వే చెయ్యడానికి వచ్చిన ప్రభుత్వ సర్వేయర్ ని సైతం ఆక్రమణ దారులు అడ్డుకోవడం విశేషం. ప్రభుత్వ పాఠశాలనె రియల్ ఎస్టేట్ మాఫియా మాయం చేసిందంటే వారి కబ్జా కోరాలకు ఎంత పదును ఉందొ అర్థం చెలుకోగలం. ఇప్పటికైన ఉన్నతాది కారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి రక్షించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్మికుల డిమాండ్లు....సిఐటియు కార్యదర్శి పద్మ.






అక్షర విజేత కోటనందూరు.
కార్మికులు డిమాండ్లను అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి షేక్ పద్మ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా వర్కర్స్ డిమాండ్లు డే సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి షేక్ పద్మా ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా తుని కోటనందూరు మండలం లో స్థానిక బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ముందుగా కోటనందూరు సెంటర్లో మనోహరం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లు 1. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి, నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి. 2. ప్రజా గళము లో ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి. 3. లేబర్ కోచింగ్ వెంటనే రద్దు చేయాలి. 4 ప్రైవేటీకరణ జాతీయ నవదు బదిలీ కరణ పథకాలను ఆపాలి. 5. అంగనవాడి ఆశ మధ్యాహ్నం భోజనం పథకం స్కూల్ ఆయాలు పంచాయతీ కార్మికులు వెలుగు విఓఏ లు ట్రాన్స్పోర్ట్,104,,108 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలి వారికి కనీస వేతనము చెల్లించాలి, పెన్షన్ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలి. 6. కనీస వేతనాలు 26,000 రూపాయలు చొప్పున నిర్ణయించి అమలు చేయాలి. 7. భవన నిర్మాణ కార్మికులు పథకాలు తిరిగి ప్రారంభించాలి ఇప్పుడు వరకు ఉన్న పెండింగ్ క్లెయిమ్ లు పరిహారాలను తక్షణమే చెల్లించాలి. అన్ని అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించి రెగ్యులర్ చేయాలి. 8. విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్తిగా సామర్థ్యంతో నడపాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి, ఆశ ,మిడ్ డే మీల్, స్కూల్ ఆయాలు ,ట్రాన్స్పోర్ట్ యూనియన్ సభ్యులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. రమణమ్మ, మరియా రత్నం, దుర్గ, సత్యవతి, లక్ష్మి ,సంధ్య ,నూకరత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ...



అక్షర విజేత కోటనందూరు.
చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమము బుధవారం నాన్ భవిత కేంద్రంలో జరిగినది. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న నాన్ భవిత కేంద్రంలో ఐ ఈ ఆర్ టి లు నాగ గోవిందు, నారాయణ రావు ఆధ్వర్యంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వర రావు చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయమాలు చిన్నారుల చేత చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఇంటి వద్ద చేయు ఆయామాలు పౌష్టికాహారాలపై అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు ఫిజియోథెరపీ కార్యక్రమం చదివినయం చేసుకోవాలని సోమేశ్వర కోరారు. భవిత కేంద్రంలో విద్యార్థులను హెచ్ఎం రామకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా, ఐ ఈ ఆర్ పి లు ఎం నాగ గోవింద ఆర్ నారాయణ రావు పాల్గొన్నారు.